మీ గళం.. మా కలం...!
# నమస్తే హైదరాబాద్
www.namasthehyderabad.in
తెలుగు దిన పత్రిక

విలేకరులు కావలెను
నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న
నమస్తే హైదరాబాద్
తెలుగు దినపత్రికకు
తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో
విలేకరులు కావలెను
సీనియర్‌లకు ప్రాధాన్యం
కొత్తవారికి అవకాశం
Ph: 9912580066

రంగా రెడ్డి సంపుటి : 13 సంచిక :138 ఎడిటర్: గొడిశాల సోమయ్య మంగళవారం 15-10-2024 పేజీలు :4 వెల : 2రూ

## కెనడా దౌత్య సిబ్బందిపై బహిష్కరణ..



**నమస్తే హైదరాబాద్ :** భారత్-కెనడా మధ్య దౌత్యయుద్ధ మరింత ముదిరింది. ఖలిస్తాన్ ఉగ్రవాది హర్దీప్‌సింగ్ నిజ్జర్ హత్య కేసులో భారత హైకమిషనర్ సంజీవ్‌కుమార్ వర్మతో పాటు ఇతర దౌత్య సిబ్బంది ప్రమేయముందని కెనడా ప్రధాని ట్రుడో ఆరోపించడంపై కేంద్రం సీరియస్ అయ్యింది. కెనడాలో భారత దౌత్యవేత్తలకు రక్షణ లేదని , అందుకే హైకమిషనర్‌తో పాటు ఇతర దౌత్య సిబ్బందిని వెనక్కి రప్పిస్తునట్టు కేంద్రం ప్రకటన విడుదల చేసింది. ట్రుడో స్టేట్‌మెంట్‌పై భారత్‌లో కెనడా రాయబారిని పిలిపించి విదేశాంగ శాఖ వివరణ అడిగింది. అంతేకాకుండా భారత్‌లో ఉన్న ఆరుగురు కెనడా దౌత్యసిబ్బందిని బహిష్కరించింది. ఈనెల 19వ తేదీ లోగా దేశం విడిచివెళ్లిపోవాలని ఆదేశించింది.కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో ఓట్ల రాజకీయాలు చేస్తున్నారని.. మత ఛాందసవాదులకు ఆయన లొంగిపోతున్నారని భారత్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. నిజ్జర్ హత్య కేసులో భారత హై కమిషనర్‌ను ఇరికించే ప్రయత్నం చేస్తున్నారని కేంద్రం మండిపడింది. అందుకే.. హైకమిషనర్‌తో పాటు ఇతర దౌత్య సిబ్బందిని .. వెనక్కి రప్పిస్తునట్టు కేంద్రం ప్రకటనలో తెలిపింది. హర్దీప్ సింగ్ నిజ్జర్ హత్య కేసులో విచారణ జరుపుతున్న కెనడా ప్రభుత్వం.. భారత హైకమిషనర్ సంజయ్ కుమార్ వర్మతోపాటు పలువురు దౌత్యవేత్తలను అనుమానితులుగా పేర్కొంది. ఈ విషయం కెనడా నుంచి అక్కడ ఉన్న భారత విదేశాంగ శాఖకు సమాచారం అందింది. దీనిపై కేంద్ర విదేశాంగ శాఖ తీవ్రంగా స్పందించింది. ఇలాంటి చర్యలు సరికావని పేర్కొన్న భారత్.. ఓటు బ్యాంక్ రాజకీయాలతో నడిచే జస్టిన్ ట్రూడో ప్రభుత్వం.. మత ఛాందసవాదులకు మద్దతుగా ఉందని మండిపడింది.హర్దీప్ సింగ్ నిజ్జర్ హత్య కేసుకు సంబంధించి గతేడాది.. కెనడా పార్లమెంటులో మాట్లాడిన జస్టిన్ ట్రూడో.. ఈ హత్య వెనుక భారత అధికారుల పాత్ర ఉందని సంచలన ఆరోపణలు చేశారు. అయితే జస్టిన్ ట్రూడో చేసిన ఆరోపణలపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసిన భారత్.. వాటికి సంబంధించిన ఆధారాలను ఇవ్వాలని ఇప్పటికే పలుమార్లు ఆ దేశ ప్రభుత్వాన్ని అడిగినా.. ఇప్పటివరకు ఎలాంటి ఆధారాలు భారత్‌కు ఇవ్వలేదని విదేశాంగశాఖ వెల్లడించింది. రాజకీయ లబ్ధి కోసమే, మత ఛాందసవాదులకు మద్దతు పలికేందుకే.. ఇలా ఎటువంటి ఆధారాలు లేకుండా భారత్‌పై విమర్శలు చేస్తోందని కేంద్రం ఆగ్రహం వ్యక్తం చేసింది.

## హైదరాబాద్‌లో మతవిద్వేషాలు రెచ్చగొట్టే ప్రయత్నాలు.



**నమస్తే హైదరాబాద్ :** ప్రశాంతమైన హైదరాబాద్ నగరంలో మతవిద్వేషాలు రెచ్చగొట్టే ప్రయత్నాలు జరగుతున్నాయని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఆరోపించారు. అందులో భాగంగానే.. సికింద్రాబాద్‌లో ముత్యాలమ్మ విగ్రహాన్ని ధ్వసం చేశారని ఫైరయ్యారు. మతోన్మాదంతోనే అమ్మవారి విగ్రహా ధ్వంసానికి పాల్పడ్డారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సికింద్రాబాద్ కమ్మరిగూడలోని ముత్యాలమ్మ ఆలయంలో గతరాత్రి అమ్మవారి విగ్రహాన్ని కొందరు గుర్తు తెలియని దుండగులు ధ్వసం చేశారు. విగ్రహాన్ని ధ్వంసం చేస్తున్న శబ్దాలు విన్న స్థానికులు అప్రమత్తమై.. వారిని పట్టుకునే ప్రయత్నం చేశారు. దుండగుల్లో ఒకరు పట్టుబడగా.. మరో వ్యక్తి పారిపోయాడు. ఈ ఘటనపై హిందూ సంఘాలు, స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. విగ్రహాన్ని ధ్వసం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు.నేడు ఉదయం ముత్యాలమ్మ ఆలయాన్ని సందర్శించిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి... విగ్రహం ధ్వంసం ఘటనను తీవ్రంగా ఖండించారు. నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. హిందూ దేవాలయాలకు రక్షణ కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. హైదరాబాద్‌లో మతవిద్వేషాలు రెచ్చగొట్టే ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. అందులో భాగంగానే అమ్మవారి విగ్రహాన్ని ధ్వసం చేసినట్లు వెల్లడించారు. నాంపల్లి ఘటన మరవకముందే తాజాగా సికింద్రాబాద్ ఘటన జరిగిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో దుర్గామాత మండపంలో దుండగులు దొంగతనానికి రాలేదని.. విగ్రహాన్ని ధ్వంసం చేయడానికే వచ్చి ఉంటారని అనుమానం వ్యక్తం చేశారు.హిందువుల మనోభావాలు దెబ్బతీసేలా విగ్రహాలు ధ్వంసం చేస్తున్నారని.. ఇటువంటి ఘటనలపై ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలని కిషన్ రెడ్డి డిమాండ్ చేశారు. రానున్న రోజుల్లో హిందూ దేవాలయాలను పరిరక్షించాల్సిన అవసరం ఉందని చెప్పారు. రాష్ట్రంలోని అన్ని ఆలయాల వద్ద రాత్రి సమయంలో పోలీస్ పర్యవేక్షణ ఉండాలని సూచించారు. ఇటువంటి ఘటనలు మరోసారి పునరావృతం కాకుండా.. ప్రభుత్వం, పోలీసు అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. హైదరాబాద్ నగరంలో డీజేలపై నిషేధం విధించిన పోలీసులు.. దేవాలయాల పరిరక్షణపై ఎందుకు దృష్టి పెట్టడం లేదని కిషన్ రెడ్డి ప్రశ్నించారు. సికింద్రాబాద్ ముత్యాలమ్మ విగ్రహం ధ్వంసం ఘటనను గవర్నర్ దృష్టికి తీసుకెళ్లనున్నట్లు వెల్లడించారు.

## బలం అనుకుంటే.. కొండంత కష్టమా..?



**నమస్తే హైదరాబాద్ :** రాకరాక తెలంగాణలో అధికారమొస్తే%ౌ% ఇప్పుడు సొంత పార్టీ నేతలే కాంగ్రెస్ పార్టీకి పెద్ద తలనొప్పిగా తయ్యారయ్యారు. ప్రభుత్వంలో మంత్రిగా ఉన్న కొండా సురేఖ%ౌ% వివాదాలకు కేరాఫ్ అడ్రస్‌గా మారారు. అసలు ఆమె కావాలని చిక్కులు కొనితెచ్చుకుంటున్నారా? లేక టైమ్ బాగోలేక.. ఆమెను వివాదాలు చుట్టుముడుతున్నాయా? అనేది అర్థంకాని పరిస్థితి. అయితే, ఆమె ప్రవర్తన మాత్రం%ౌ% ఇటు పార్టీకి, అటు ప్రభుత్వానికి తలనొప్పిగా మారినట్టు గుసగుసలు వినిపిస్తున్నాయి. అంతేకాదు, పార్టీలో ఆమె వ్యవహారశైలి గ్రూప్ రాజకీయాలకు తావిస్తోందా? అనే అనుమానాలు కలుగుతున్నాయి. ఒక మంత్రిగా ఉండి ఈ విధంగా ప్రవర్తించడానికి కారణం ఏంటనేదే.. ఎవరికీ అర్థంకావడం లేదు. దీంతో ఈ అమాత్యురాలిపై హైకమాండ్ ఆగ్రహంగా ఉన్నట్టు తెలుస్తోంది.ఇటీవల ప్రతిపక్షాలపై విమర్శలు చేయబోయి.. హీరో అక్కినేని నాగార్జున కుటుంబంపై ఆమె చేసిన కామెంట్స్%ౌ% ఇటు రాజకీయాల్లోనూ, అటు సినిమారంగంలోనూ పెద్ద దుమారమే రేపాయి.తనపై సోషల్ మీడియా వేదికగా జరుగుతున్న ప్రచారాన్ని ఖండిస్తూ%ౌ% ప్రత్యర్థులకు కౌంటర్ ఇచ్చేక్రమంలో.. నాగచైతన్య, సమంత విడాకులకు కేటీఆరే కారణమంటూ కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలు వివాదానికి దారి తీశాయి. ఈ విషయంపై సినీ పరిశ్రమ తీవ్రంగా స్పందించింది. అయితే, కొండా సురేఖ తన వ్యాఖ్యల్ని భేషరతుగా వెనక్కి తీసుకున్నా%ౌ% ఈ వివాదం సద్దుమణగలేదు. దీనిపై హీరో నాగార్జున, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ .. నాంపల్లి కోర్టులో పరువునష్టం దావా వేశారు. ఈ అంశంపై నాగార్జున స్టేట్మెంట్ రికార్డు చేసిన న్యాయస్థానం%ౌ% మంత్రి కొండా సురేఖకు నోటీసులు కూడా జారీ చేసింది. దీంతో, అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ పరిస్థితి.. ఈ మహిళా మంత్రి విషయంలో మింగలేక కక్కలేక అన్నట్టుగా తయారైంది.

## టికెట్ ధరలపై టీజీఎస్ఆర్టీసీ ఎండీ సజ్జనార్ క్లారిటీ



**నమస్తే హైదరాబాద్ :** బతుకమ్మ, దసరా పండుగ నేపథ్యంలో టీజీఎస్ఆర్టీసీ విపరీతంగా టికెట్ ధరలు పెంచిందని జరుగుతున్న ప్రచారంలో వాస్తవం లేదని టీజీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ తెలిపారు. జీవో ప్రకారం స్పెషల్ బస్సుల్లో మాత్రమే చార్జీలను సంస్థ సవరించినట్లు ఆయన ఎక్స్ ద్వారా వెల్లడించారు. రెగ్యులర్ సర్వీస్‌ల టికెట్ చార్జీల్లో ఎలాంటి మార్పు లేదని చెప్పారు. ప్రధాన పండుగులైన సంక్రాంతి, దసరా, రాఖీ పౌర్ణమి, వినాయక చవితి, ఉగాది, తదితర సమయాల్లో హైదరాబాద్ నుంచి ప్రయాణికులు ఎక్కువగా సొంతూళ్లకు వెళ్తుంటారు.

2లో

## క్యాట్‌ను ఆశ్రయించిన ఐఏఎస్ అధికారులు..

**నమస్తే హైదరాబాద్ :** తెలంగాణలో పనిచేస్తున్న ఏపీ క్యాడర్ ఐఏఎస్, ఐపీఎస్‌లకు ఏపీకి వెళ్లాలని.. అలాగే ఏపీలో పనిచేస్తున్న తెలంగాణ క్యాడర్ అధికారులు తెలంగాణకు వెళ్లాలని ఇటీవల ఉత్తర్వులు జారీ చేసింది డీవోపీటీ.. ఈ నెల 16లోపు రిపోర్టు చేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ అయ్యాయి కూడా.. అయితే, డీవోపీటీ ఉత్తర్వులను సవాల్ చేస్తూ సెంట్రల్ అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యూలన్- క్యాట్‌ను ఆశ్రయించారు నలుగురు ఐఏఎస్‌లు వాకాటి కరుణ, వాణిప్రసాద్, ఆమ్రపాలి సృజన.. డీవోపీటీ ఉత్తర్వులను రద్దు చేయాలని నలుగురు వేర్వేరుగా పిటిషన్లు దాఖలు చేశారు. ఏపీ క్యాడర్‌కు కేటాయించినప్పటికీ.. వాకాటి కరుణ, వాణి ప్రసాద్, ఆమ్రపాలి తెలంగాణలో విధులు నిర్వహిస్తున్నారు. తాము తెలంగాణలో కొనసాగేలా మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. ఇక తెలంగాణ క్యాడర్‌క చెందిన సృజన తనను ఏపీలోనే కొనసాగించాలే ఉత్తర్వులు ఇవ్వాలని పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ నలుగురి పిటిషన్లపై సెంట్రల్ అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యూనల్ మంగళవారం విచారణ జరపనుంది.ఏపీకి క్యాడర్‌లో ఉండి తెలంగాణలో



విధులు నిర్వహిస్తోన్న ఐఏఎస్‌లు వాణీప్రసాద్, వాకాటి కరుణ, రొనాల్డ్ రోస్, ఆమ్రపాలి, ప్రశాంతి.. తెలంగాణ సీఎస్ శాంతకుమరితో భేటీ అయ్యారు. ఆ తరువాత నలుగురు ఐఏఎస్‌లో క్యాట్‌ను ఆశ్రయించారు. తెలంగాణ క్యాడర్‌కు చెందిన ఐఏఎస్‌లు సృజన, శివశంకర్, హరికిరణ్‌లు ఏపీలో పనిచేస్తున్నారు. తనను ఏపీలో కొనసాగించాలని క్యాట్‌ను ఆశ్రయించారు సృజన. ఇక ఐపీఎస్‌ల విషయానికి వస్తే ఏపీ క్యాడర్‌కు చెందిన అంజనీకుమార్, అభిలాష్ బిస్త్, అభిషేక్ మహంతి తెలంగాణలో విధులు నిర్వహిస్తున్నారు. ఏ

2లో

## ప్రజలకు పండుగ సంతోషాన్ని లేకుండా చేయడమేనా ప్రజాపాలన..?



**నమస్తే హైదరాబాద్ :** తెలంగాణలో అతిపెద్ద పండగ దసరా కోసం వివిధ నగరాలు, పట్టణాలు, ఇతర రాష్ట్రాల్లో ఉపాధి కోసం వెళ్లినవారు సొంతూళ్లకు వెళ్లారు. ఆనందంగా పండగ జరపుకొని తిరిగి నగరబాట పట్టారు. దసరా రద్దీ నేపథ్యంలో తెలంగాణ ఆర్టీసీ ప్రత్యేకంగా బస్సులు నడుపుతోంది. దాదాపు 6 వేలకు పైగా బస్సులను ఏర్పాటు చేశారు. తిరుగు ప్రయాణంలోనూ బస్సులను నడుపుతున్నారు. అయితే ఈ బస్సుల్లో అదనపు ఛార్జీలు వసూలు చేస్తున్నారు. సాధారణ బస్సులు మినహా.. దసరాకు ఏర్పాటు చేసిన ప్రత్యేక బస్సుల్లో దాదాపు 50 శాతం వరకు అదనపు ఛార్జీలు వసూలు చేస్తున్నారు.

2లో

# క్యాట్‌ను ఆశ్రయించిన ఐఏఎస్ అధికారులు..

రాష్ట్రానికి కేటాయించిన వాళ్లు ఆ రాష్ట్రానికి వెళ్లాలని డిపార్ట్‌మెంట్ ఆఫ్ పర్సనల్ ట్రైనింగ్ విభాగం.. డీవోపీటీ స్పష్టమైన ఉత్తర్వులు జారీ చేయడం..16న రిపోర్ట్ చేయాల్సి వుండగా ఐఏఎస్‌లు క్యాట్‌ను ఆశ్రయించడం చర్చగా మారింది. గతంలో ఏపీ క్యాడర్‌కు చెందిన సోమేష్ కుమార్ తెలంగాణ సీఎస్‌గా పనిచేశారు. ఏపీలో రిపోర్ట్ చేయాల్సిందిగా డీవోపీటీ ఆదేశించడంతో ఆయన క్యాట్‌ను ఆశ్రయించారు. క్యాట్ ఆదేశాలతో ఏపీలో రిపోర్ట్ చేసిన సోమేష్ కుమార్ వాలంటరీ రిటైర్మెంట్ తీసుకున్నారు. ఇప్పుడు వాకాటి కరుణ, వాణీ ప్రసాద్, అమ్రపాలి, సృజన ఈ నలుగురు పిటిషన్లపై క్యాట్ ఎలాంటి డైరెక్షన్స్ ఇస్తుందనేది ఆసక్తికరంగా మారింది.

# టికెట్ ధరలపై టీజీఎస్ఆర్టీసీ ఎండీ సజ్జనార్ క్లారిటీ

ఈ సందర్భాల్లో ప్రజలకు రవాణా పరంగా ఇబ్బందులు తలెత్తకుండా వారిని క్షేమంగా గమ్యస్థానాలకు చేరవేసేందుకు స్పెషల్ సర్వీసులను ఆర్టీసీ యాజమాన్యం నడుపుతుంది. రద్దీ మేరకు హైదరాబాద్ సిటీ బస్సులను కూడా జిల్లాలకు తిప్పుతుంది. తిరుగు ప్రయాణంలో ప్రయాణికుల రద్దీ ఉండకపోవడంతో ఖాళీగా ఆ బస్సులు వెళ్తుంటాయి. ఆ స్పెషల్ బస్సులకు అయ్యే కనీస డీజిల్ ఖర్చుల మేరకు టికెట్ ధరను సవరించుకోవాలని 2003లో జీవో నంబర్ 16ను రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసింది. పండుగల సమయాల్లో నడిచే స్పెషల్ బస్సుల్లో మాత్రమే రూ.1.50 వరకు టికెట్ ధరను సవరించుకునే వెసులుబాటును సంస్థకు ఇచ్చిందని ఆయన పేర్కొన్నారు.మహాలక్ష్మి పథకం అమలు తర్వాత ఆర్టీసీ బస్సుల్లో 25 శాతం మేర రద్దీ పెరిగిందని తెలిపారు. టీజీఎస్ఆర్టీసీలో ప్రస్తుతం 9 వేలకు పైగా బస్సులు సేవలందిస్తున్నట్లు వెల్లడించారు. పండుగ సమయాల్లో రద్దీకి అనుగుణంగా ప్రతి రోజు సగటున 500 స్పెషల్ బస్సులను సంస్థ నడుపుతుందన్నారు. ఆ 500 స్పెషల్ బస్సుల్లో మాత్రమే చార్జీల సవరణ ఉంటుందని, మిగతా 8500 రెగ్యులర్ సర్వీసుల చార్జీల్లో ఎలాంటి మార్పు ఉండదని ఆయన స్పష్టం చేశారు.టికెట్ ధరల పెంపుపై తాజాగా మాజీ మంత్రి హరీశ్ రావు స్పందించారు. ఆర్టీసీ టికెట్ ధరలు విపరీతంగా పెంచి బతుకమ్మ, దసరా పండుగ సమయంలో సొంతూళ్ళకు వెళ్లిన ప్రయాణికుల నుండి ముక్కు పిండి ఛార్జీలు వసూలు చేయడం దుర్మార్గమన్నారు. టికెట్ ధర రూ.140తో జేబీఎస్ నుండి సిద్దిపేటకు వెళ్లిన ప్రయాణికుడు తిరుగు ప్రయాణంలో టికెట్ ధర రూ. 200 చెల్లించాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. హన్మకొండ నుండి హైదరాబాద్ సూపర్ లగ్జరీ బస్సు ప్రయాణం సాధారణ రోజుల్లో రూ. 300 ఉంటే, పండుగ వేళ ప్రభుత్వం పెంచిన చార్జీ రూ.420 ఉందన్నారు. బస్సుల సంఖ్య పెంచకుండా, టికెట్ ఛార్జీలు పెంచి తెలంగాణ ప్రజలకు పండుగ సంతోషాన్ని లేకుండా చేయడమే ప్రజాపాలననా అని ఆయన మండిపడ్డారు.

# ప్రజలకు పండుగ సంతోషాన్ని లేకుండా చేయడమేనా ప్రజాపాలన..?

సాధారణ బస్సులు మినహా.. దసరాకు ఏర్పాటు చేసిన ప్రత్యేక బస్సుల్లో దాదాపు 50 శాతం వరకు అదనపు ఛార్జీలు వసూలు చేస్తున్నారు. దీనిపై ప్రయాణికులు మండిపడుతున్నారు. అసలే నిత్యవసర ధరలు మండిపోతుంటే.. ఛార్జీలు పెంచి జేబుకు చిల్లు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఛార్జీల పెంపుపై మాజీమంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు సైతం మండిపడ్డారు. ఆర్టీసీ బస్ టికెట్ ధరలు విపరీతంగా పెంచి బతుకమ్మ, దసరా పండుగ సమయంలో సొంతూళ్ళకు వెళ్లిన ప్రయాణికుల నుండి ముక్కు పిండి ఛార్జీలు వసూలు చేయడం దుర్మార్గమని ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. టికెట్ ధర రూ.140తో జేబీఎస్ నుండి సిద్దిపేటకు వెళ్లిన ప్రయాణికుడు తిరుగు ప్రయాణంలో టికెట్ ధర రూ. 200 చెల్లించాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. హనుమకొండ నుంచి హైదరాబాద్ సూపర్ లగ్జరీ బస్సు ప్రయాణం సాధారణ రోజుల్లో రూ. 300 ఉంటే.. పండుగ వేళ ప్రభుత్వం పెంచిన ఛార్జీ రూ.420 అంటూ ట్వీట్ చేశారు. బస్సుల సంఖ్య పెంచకుండా, టికెట్ ఛార్జీలు పెంచి తెలంగాణ ప్రజలకు పండుగ సంతోషాన్ని లేకుండా చేయడమే ప్రజా పాలన అని సీఎం రేవంత్ రెడ్డిని హరీష్ రావు ప్రశ్నించారు.ఇక దసరాకు వెళ్లిన ప్రజలను నగరానికి తిరుగు ప్రయాణం కావటంతో హైదరాబాద్ - విజయవాడ జాతీయ రహదారిపై చౌటుప్పల్ వద్ద భారీగా వాహనాల రద్దీ నెలకొంది. పంతంగి టోల్ గేట్ వద్ద వందల సంఖ్యలో వాహనాలు హైదరాబాద్ వైపు వస్తున్నాయి. దీంతో ఆ ప్రాంతంలో రద్దీ విపరీతంగా పెరిగింది. నేటి నుంచి ప్రభుత్వ కార్యాలయాలు, రేపటి నుంచి స్కూళ్లు, కాలేజీలు ప్రారంభం అవుతుండటంతో ప్రజలను నగరానికి తిరుగు ప్రయాణం అయ్యారు. దీంతో జాతీయ రహదారిపై వాహనాలు బారులు తీరాయి.

# ప్రజావాణిలో వచ్చిన అర్జీలను సత్వరమే పరిష్కరించాలి-మేయర్ అమర్ సింగ్



నమస్తే హైదరాబాద్ (మేడిపల్లి): పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి అర్జీలను సత్వరమే పరిష్కరించాలని మేయర్ అమర్ సింగ్ అన్నారు.పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులతో కలిసి నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని ప్రజల అర్జీలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పీర్జాదిగూడ మున్సిపల్ డిఈ సాయినాథ్ గౌడ్, ఆర్ ఓ శ్రీనివాస్ రెడ్డి,మున్సిపల్,విద్యుత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని పార్టీ సభ్యత్వంలో నెంబర్ వన్ గా నిలపాలి : ఎంపీ రఘునందన్ రావు

నమస్తే హైదరాబాద్ ( శేరిలింగంపల్లి న్యూస్) : ప్రతి కార్యకర్తను గుర్తించి గౌరవించే పార్టీ భారతీయ జనతా పార్టీ మాత్రమే అని ఆ పార్టీ ఎంపీ రఘునందన్ రావు అన్నారు. సోమవారం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నానక్‌రామ్‌గూడ హనుమాన్ దేవాలయంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జి రవికుమార్ యాదవ్, డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ల ఆధ్వర్యంలో నిర్వహించిన బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పూర్తి ప్రజాస్వామ్య బద్ధంగా పార్టీ ఎన్నికలు నిర్వహిస్తున్న ఏకైక పార్టీ కూడా బీజేపీనే అని అన్నారు.శేరిలింగంపల్లి నియోజకవర్గం ను పార్టీ సభ్యత్వం లో నెంబర్ వన్ గా నిలపాలి అని కోరారు.కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లి వివరించాల్సిన బాధ్యత మీ అందరి పై ఉదన్నారు.తెలంగాణలో వ్యక్తుల కోసం కాకుండా, స్వచ్ఛమైన, నీతివంతమైన పాలన సాగాలంటే, బీజేపీ



అధికారంలోకి రావాలని ప్రజలు కోరుకుంటున్నారు ప్రపంచ చిత్రపటం మీద భారతదేశ ఔన్నత్యాన్ని సగౌర్వంగా నిలబెట్టిన బిడ్డ నరేంద్రమోదీ గారు అన్ని అన్నారు.సభ్యత్వ నమోదుకు తక్కువ రోజులు ఉన్నందున వేగవంతం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధి లోని రాష్ట్ర నాయకులు,జిల్లా నాయకులు,బూత్ కమిటీ ఇంచార్జిలు,బూత్ కమిటీ అధ్యక్షులు,శక్తి కేంద్రల ఇంచార్జిలు,డివిజన్ నాయకులు,బీజేవైఎం నాయకులు, యువ మోర్చా నాయకులు,మహిళా నాయకులు,కార్యకర్తలు, పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# నిరుపేదలకు వరం సీఎంఆర్ఎఫ్ : ఎమ్మెల్యే అరికపూడి గాంధీ



నమస్తే హైదరాబాద్ ( శేరిలింగంపల్లి న్యూస్) : సీఎంఆర్ఎఫ్ నిరుపేదలకు వరం లాంటిదని పీఏసీ చైర్మన్,శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికపూడి గాంధీ అన్నారు.కొండాపూర్ డివిజన్ పరిధిలోని కొత్తగూడ కు చెందిన శివ శంకర్ రెడ్డి కి అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం సీఎంఆర్ఎఫ్ ద్వారా రూ.5,00,000 /- ఐదు లక్షలు ఆర్థిక సాయం మంజూరైంది. ఈ మేరకు సోమవారం వివేకానందనగర్ లోని ఎమ్మెల్యే అరికపూడి గాంధీ నివాసంలో లబ్ధిదారునికి చెక్కును అందజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పేదల సంక్షేమమే ధ్యేయంగా పథకాలు అమలు చేస్తున్నదని కొనియాడారు. అనారోగ్యం, ప్రమాదాల బారిన పడి దవాఖానల్లో చికిత్స పొందిన బాధితులు సీఎంఆర్ఎఫ్‌కు దరఖాస్తు చేసుకున్న వెంటనే సీఎం రేవంత్ రెడ్డి ఆర్థిక సాయం మంజూరు చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సంజీవ రెడ్డి, చంద్రమోహన్ సాగర్, కుమార్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన జేఏసీ బృందం

కాజీపేట్ అక్టోబర్ 14 (నమస్తే హైదరాబాద్ ) వరంగల్ మహానగరానికి విచ్చేసినటువంటి కేంద్ర గనులశాఖ మంత్రి గంగపురం కిషన్ రెడ్డి హనుమకొండ బీజేపీ జిల్లా కార్యాలయంలో సాయంత్రం 07:00 గంటలకు తెలంగాణ రైల్వే ఎంప్లాయిస్ జేఏసీ బృందం మర్యాదపూర్వకము కలవడం జరిగింది, కాజీపేట రైల్వే వ్యాగన్ రిపేర్ వర్క్ షాప్ ని వ్యాగన్ మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ గా అప్డేట్ చేస్తూ భారతదేశ ప్రధానమంత్రి చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేయించడమే కాకుండా ఇప్పుడు కాజీపేట వ్యాగన్ మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ తో పాటు నాలుగు దశాబ్దాల కలగా ఉన్న తెలంగాణ ప్రాంత ప్రజల ఆకాంక్ష అయినటువంటి కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీనగా అప్గ్రేడ్ చేస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి దేశ ప్రధానమంత్రి , మరియు సహకరించిన మీకు మరియు జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ కోసం నిరంతరం పోరాటాలు చేసిన తెలంగాణ రైల్వే ఎంప్లాయిస్ జేఏసీ తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని కిషన్ రెడ్డి బృందం తెలియజేయగా వ్యాగన్ మ్యానుఫ్యాక్చర్ యూనిట్ ను అలాగే కొనసాగిస్తూ కోచ్ ఫ్యాక్టరీగా అప్గ్రేడ్ చేసాము కానీ రైల్వే మంత్రిత్వ శాఖ నుండి లెటర్



రావలసి ఉందని మంత్రి తెలియజేశారు! అలాగే జేఏసీ బృందం మాట్లాడుతూ కాజీపేట ను రైల్వే డివిజన్ గా ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకత ఉందని తెలియచేయగా... ఈ ప్రాంత ప్రజల అభిమానం కోసం ఒకదాని తరువాత మరొకటి చేయడానికి కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని దానికి నిదర్శనమే ఈ ప్రాంతంలో ఫోర్ లైన్స్ ను నిర్మాణం చేస్తున్నామని రాబోయే రోజుల్లో మంచి వార్తలు వింటారు అని జేఏసీ బృందానికి తెలియజేశారు కిషన్ రెడ్డి కలిసిన జేఏసీ బృందం లో కన్వీనర్ : దేవులపల్లి రాఘవేందర్, చైర్మన్ : కోండ్ర నర్సింగా రావు, కో, కన్వీనర్లు : వి. తిరుపతి,%ూ%. శ్రీనివాస్,%+%. భాస్కర్, %వీ%. మహేష్, వైస్ చైర్మన్లు : ఎప్పేజర్, %ౄ%. రమేష్,%వీ.ఖ%. మూర్తి, %ణ%. రవీందర్, కరుణాకరాచారీ, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ నూతన ఇందిరమ్మ ఇండ్ల కమిటీ ఎన్నిక..



నమస్తే హైదరాబాద్ (దేవరుప్పుల): జనగామ జిల్లా దేవరుప్పుల మండలం,కడవెండి గ్రామంలో పాలకుర్తి నియోజక వర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డిపిలుపుమేరకు,దేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరాములు ఆదేశాల మేరకు కాంగ్రెస్ కార్యకర్తల సమావేశాన్ని గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షతన ఇందిరమ్మ ఇండ్ల కమిటీని ఎన్నుకున్న గ్రామ కాంగ్రెస్ పార్టీనాయకులు,కార్యకర్తలు.ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులుగా కాదవేని శ్రీనివాన్, దరగాని శ్రీనివాన్, భాషిపాక కృష్ణ, వడమటింటి జ్యోతి,మాసంపెల్లి మహేశ్వరిలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నిజమైన లబ్ధిదారులను పేద,బడుగు బలహీన వర్గాలకు సంబంధించిన లబ్దిదారులను ఎంపిక చేస్తామని ఎన్నుకున్న సభ్యులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు,మహిళా నాయకురాలు ు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# స్టేషన్ ఘనపూర్ రజక సంఘం ఆధ్వర్యంలో ఏఈఈ ఉద్యోగం సాధించిన పొన్న వాసంతి సన్మానం



నమస్తే హైదరాబాద్ : స్టేషన్ ఘనపూర్ రజక సంఘం ఆధ్వర్యంలో పొన్న వాసంతి ఏఈఈ ఉద్యోగం వచ్చిన సందర్భంగా పట్టణ రజక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం జరిగినది స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గ కేంద్రానికి చెందిన పొన్న రేణుక రాజశేఖర్ దంపతుల కూతురు పొన్న వాసంతి ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ స్టేట్ అగ్రికల్చర్ యూనివర్సిటీలో బీటెక్ చదివింది , జనగామ జిల్లా కోర్టులో జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగం వచ్చింది , ఉద్యోగం చేస్తున్న క్రమంలోనే ఏ ఈ ఈ జాబ్ దక్కించుకున్నారు . పొన్న రాజశేఖర్ రేణుక దంపతులకు ఒక కుమారుడు కుమార్తె , కుమారుడు మైనింగ్ ఇంజనీరింగ్ చేసి చతిస్గడ్ రాష్ట్రంలో మైనింగ్ కంపెనీలో ఇంజనీర్ ఉద్యోగం చేస్తున్నాడు, కుమార్తె పొన్న వాసంతి అగ్రికల్చర్ ఇంజనీరింగ్ చదివి కోర్ట్ లో జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగం ఎన్నికై ఉద్యోగం చేస్తున్న క్రమంలో మళ్లీ ఉన్నంత ఉద్యోగానికై రాసిన ఏఏఈ పరీక్షల్లో ఎన్నికై సందర్భంగా సన్మానం కార్యక్రమం నిర్వహించారు , ఈ కార్యక్రమంలో రజక సంఘం పెద్దమనిషి పొన్న ఉపేందర్, పొన్నరవి, పొన్న మధు కుమార్ , ఎలిషాల రాజేశ్వర్,పొన్న వెంకటయ్య, పొన్న బిక్షపతి, పొన్న సత్యనారాయణ, పొన్న శేఖర్,పొన్న దుబాయ్ శీను, పొన్న రాజు,టెంట్ హౌస్ రమేష్,పొన్న రమేష్ రైల్వే, పొన్న రాజు, పొన్న పెద్దరాజు, పొన్న గౌతమ్, పొన్న జై చందర్, పొన్న రమేష్ డ్రై క్లీనింగ్,మచ్చ శ్రీను రైల్వే, పొన్న రాజు, నూతనకంటి కొండన్న, పొన్న రాజు,పొన్న నాగన్న, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం చంద్రబాబు సంచలన నిర్ణయం.



నమస్తే హైదరాబాద్ : నేషనల్ ఐకాన్.. భారత కోహినూర్.. వ్యాపార దిగ్గజం రతన్‌టాటా ఇటీవల కన్నుమూసిన విషయం తెలిసిందే.. రతన్ టాటా.. గొప్ప వ్యాపారవేత్త అయినప్పటికీ.. అంతకుమించిన మహా మనీషి. వ్యాపారానికి, విలువలు జోడించిన వ్యక్తి.. అందుకే.. దిగ్గజ కార్పొరేట్లకు అంతనంత ఎత్తుకు ఎదిగారు.. మనదేశంలో రతన్ టాటా స్టార్టప్ విప్లవానికి ప్రేరణగా మారారు.. అందుకే.. అలాంటి మహోన్నత వ్యక్తికి గుర్తింపుగా.. నివాళులర్పిస్తూ ఆంధ్రప్రదేశ్‌లోని చంద్రబాబు నాయుడు ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది.. ఏపీ రాజధాని అమరావతిలో ఏర్పాటు చేయనున్న ఇన్నోవేషన్ హబ్‌కు రతన్ టాటా పేరు పెడుతున్నట్లు ఏపీ ప్రభుత్వం సోమవారం వెల్లడించింది.. రతన్ టాటా వారసత్వాన్ని గుర్తుచేసుకోవడానికి.. తాము అమరావతిలో 'రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్' పేరుతో ఒక ఇన్నోవేషన్ హబ్‌ను స్థాపించాలని నిర్ణయించుకున్నట్లు సీఎం చంద్రబాబు తెలిపారు. ఈ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సోషల్ మీడియా ప్లాట్‌ఫాం ఎక్స్‌లో ట్వీట్ చేశారు. రతన్ టాటాకు నివాళిగా అమరావతిలో ఏర్పాటు చేయనున్న ఇన్నోవేషన్ హబ్‌కు ఆయన పేరు పెడుతున్నట్టు ట్వీట్ చేశారు. స్టార్టప్‌లకు మెంటార్‌గా వ్యవహరించనున్న ఇన్నోవేషన్ హబ్ పెట్టుబడుల ప్రోత్సాహక ఎకో సిస్టమ్‌ను కల్పిస్తుందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.రాష్ట్రంలోని ఇతర ఐదు జోనల్ కేంద్రాలకు అనుసంధానంగా రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ఉంటుందని వెల్లడించారు. ప్రముఖ వాణిజ్య సంస్థలు, గ్రూప్ ల పర్యవేక్షణలో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ఆయా రంగాల్లో సాంకేతికత, నైపుణ్యాలకు కేంద్రంగా తీర్చిదిద్దుతామని ట్వీట్ లో సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. తాము అమరావతిలో ఏర్పాటు చేయబోయే.. 'రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్' ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ ఎకోసిస్టమ్, మెంటర్ స్టార్టప్‌లను ప్రోత్సహిస్తుందని చంద్రబాబు తెలిపారు. వాస్తవానికి చంద్రబాబు రతన్ టాటా మధ్య మంచి సంబంధాలు ఉండేవి.. హైదరాబాద్ లో ఐటీ అభివృద్ధి నాటి నుంచి వీరిద్దరి మధ్య సంబంధాలు మరింత బలపడ్డాయి.. అందుకే.. ఇటీవల రతన్ టాటా మరణించిన క్రమంలో చంద్రబాబు స్వయంగా ముంబై వెళ్లి నివాళులర్పించారు.

# అక్టోబర్ 17న హర్యానా కొత్త సీఎం ప్రమాణస్వీకారం..



నమస్తే హైదరాబాద్ : హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో హ్యాట్రిక్ విజయం సాధించిన భారతీయ జనతా పార్టీ (%దీజీూ%) ప్రభుత్వ ఏర్పాటు ప్రక్రియను ప్రారంభించింది. అక్టోబరు 16న జరిగే శాసనసభా పక్ష సమావేశంలో ముఖ్యమంత్రిని ఎన్నుకుని , 17న ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తోంది. అక్టోబర్ 17వ తేదీని ముహూర్తంగా ఎంచుకోడానికి ఓ ప్రత్యేక కారణం ఉంది. అందులో బీజేపీ రాజకీయ వ్యూహం కూడా దాగుంది.రామాయణ ఇతిహాసాన్ని రచించిన వాల్మీకి మహర్షి జయంతి ఈసారి అక్టోబర్ 17న వచ్చింది. అలాంటి పర్వదినాన కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం ద్వారా వాల్మీకి సమాజానికి ఓ సందేశం ఇవ్వాలని చూస్తోంది. వాల్మీకి 'బోయ' కులానికి చెందినవాడని అందరికీ తెలుసు. వాల్మీకి బోయలు తెలుగు రాష్ట్రాల్లో ఓబీసీ జాబితాలో ఉండగా, ఉత్తరాంధ్ర జిల్లాల్లో షెడ్యూల్డ్ ట్రైబ్స్ (%ూు%) జాబితాలో ఉన్నారు. కర్ణాటకలో షెడ్యూల్డ్ కులాల (%ూజ%) జాబితాలో ఉండగా, ఉత్తరాది రాష్ట్రాల్లో కూడా ఎస్సీలుగానే పరిగణిస్తున్నారు. వాల్మీకి జయంతిని ఈ సామాజికవర్గం ప్రజలు పర్గత్ దినంగా జరుపుకుంటారు.ఎన్నికల రాజకీయాల్లో కులాలు, సామాజికవర్గాలు ఎంత కీలక పాత్ర పోషిస్తాయో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. తాజాగా జరిగిన ఎన్నికల్లో మూడోసారి గెలుపొందిన బీజేపీ, తమ గెలుపులో దళిత వర్గం పాత్రను గుర్తిస్తూ.. వారిని తమతోనే కట్టిపడేసుకునే వ్యూహంలో భాగంగా వాల్మీకి జయంతి నాడు హర్యానా కొత్త ప్రభుత్వాన్ని కొలువుదీరేలా ఏర్పాట్లు చేసింది. వాల్మీకి జయంతిని సెలవు దినంగా హర్యానా ప్రభుత్వం ఇదివరకే ప్రకటించింది.బీజేపీ మార్క్ సోషల్ ఇంజనీరింగ్

భారత రాజకీయాల్లో కొన్ని సామాజికవర్గాలు, కులాలను కొన్ని రాజకీయ పార్టీలకు బలమైన ఓటుబ్యాంకుగా పరిగణిస్తుంటాయి. ఆ క్రమంలో మొదటి వరుసలో ముస్లిం మైనారిటీలు, ఆ తర్వాత దళిత, ఆదివాసీలు కనిపిస్తుంటారు. ఈ వర్గాల ఓటర్లలో ఐక్యత, గంపగుత్తగా ఒకవైపే ఓటేసే స్వభావం వీరిని కొన్ని పార్టీలకు ఓటుబ్యాంకుగా మార్చేసింది. సమాజంలో అధిక సంఖ్యలో ఉండే ఇలాంటి వర్గాలను ఆకట్టుకుంటూ కాంగ్రెస్ వంటి రాజకీయ పార్టీలు కొన్ని దశాబ్దాలుగా రాజకీయం చేస్తూ వచ్చాయి. ఇప్పటికీ చేస్తున్నాయి. హిందూ అస్థిత్వం ప్రధాన ముడిసరుకుగా రాజకీయం చేస్తున్న కమలదళం.. కాంగ్రెస్ ఓటు బ్యాంకును చెదరగొడితే తప్ప విజయాలు సాధించలేమన్న విషయాన్ని గుర్తించింది.ముస్లిం మైనారిటీలను ఎలాగూ తమవైపు తిప్పుకోలేమని భావించిన బీజేపీ మిగతా ఓటుబ్యాంకు వర్గాలను కాంగ్రెస్ నుంచి దూరం చేసేందుకు ప్రయత్నాలు చేస్తోంది. మరోవైపు కాంగ్రెస్ పార్టీ కారణంగా నిర్లక్ష్యానికి, నిరాదరణకు గురైన అగ్రవర్ణాలు, ఓబీసీ వర్గాలను సైతం ఏకం చేయడంలో కొంతమేర సఫలమైంది. ఇప్పుడు తమ పార్టీ అంత్యోదయ విధానాల ద్వారా ప్రభుత్వం అందించే సంక్షేమ ఫలాలు వారికి అందేలా చూస్తూ.. మరోవైపు పార్టీ వైపు ఆకర్షితులను చేసుకుంటోంది. దీన్ని గ్రహించిన కాంగ్రెస్ పార్టీ 2024 సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీకి దగ్గరవుతున్న దళితులను దూరం చేసేందుకు ప్రయత్నించింది. ఈ క్రమంలో బీజేపీ మరోసారి అధికారంలోకి వస్తే రాజ్యాంగం మార్చేస్తారని, రిజర్వేషన్లు తొలగిస్తారని విస్తృతంగా ప్రచారం చేసింది. కొందరు బీజేపీ నేతల నోటి దురుసు వ్యాఖ్యలు సైతం కాంగ్రెస్ ప్రయత్నాలకు ఊతమిచ్చినట్టయింది. ఫలితంగా చావుతప్పి కన్ను లొట్టపోయిన స్థితిలో మిత్రపక్షాల సహాయంతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాల్సిన పరిస్థితికి బీజేపీ చేరుకుంది.

# దేవి నవరాత్రి ఉత్సవాల్లో మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్..



నమస్తే హైదరాబాద్ : దేవీ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మల్కాజిగిరి పార్లమెంట్ లో పలు చోట్ల ఏర్పాటు చేసిన దుర్గ దేవి మండపాలను సందర్శించి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన మల్కాజిగిరి ఎంపి ఈటల రాజేందర్ ఆయనతో పాటు పార్టీ ముఖ్య.శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సై ని సత్కరించిన బేగంపేట దుర్గా భవాని యూత్ అసోసియేషన్.




నమస్తే హైదరాబాద్ : రాజాపేట మండలం బేగంపేట గ్రామంలోని దుర్గ భవాని యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక ఎస్సై ఉపేందర్ యాదవ్ కి, ఏఎస్ఐ ప్రకాష్, నాయుడు, ఉపేందర్ లకు జెల్ల పరమేష్ యువసేన తరపున జెల్లా పరమేష్ , దుర్గ భవాని యూత్ అసోసియేషన్ సభ్యులు ఘనంగా సన్మానించారు . ఈ కార్యక్రమంలో జెల్ల పరమేష్, సకినాల రాజు జెల్ల ప్రణీత్ ,ప్రదీప్ నరేష్ ప్రహ్లాద్ తోట శివ,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

# 36వ అంతర్జాతీయ మాస్టర్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ లో అంబోజు కు సిల్వర్ మెడల్..




నమస్తే హైదరాబాద్ : మలేషియా లోని కౌలానాపూర్ ఎం ఎస్ ఎన్ స్టేడియంలో జరిగిన 36 వ అంతర్జాతీయ మాస్టర్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ లో ఇండియా టీం తరపున పాల్గొన్న హెడ్ కానిస్టేబుల్ ఆంబోజు అనిల్ కుమార్ 4ఐ 400 మీటర్ల రిలే పరుగులులో వెండి పతకం సాధించారు . ఈ సందర్భంగా నేషనల్ మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షులు సురేష్ కుమార్ శర్మ సెక్రెటరీ రాంగోపాల్ శర్మ లు ఆంబోజు అనిల్ కుమార్ ను అభినందించారు. యాదాద్రి భువనగిరి జిల్లా పోలీసు శాఖలో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న ఆంబోజును పలువురు క్రీడాకారులు క్రీడాభిమానులు అభినందించారు

# సినిమా



# ఇదెక్కడి మాస్ రా మావ..!!



మంచు మోహన్ బాబు.. ఇప్పుడంటే ఆయన సినిమాల స్పీడ్ తగ్గించారు కానీ ఒకప్పుడు మోహన్ బాబు అంటే డైలాగ్ కింగ్, కలెక్షన్ కింగ్. మోహన్ బాబు సినిమాలకు ఉండే క్రేజే వేరు. తన నటనతో ఎంతో మంది అభిమానులను సొంతం చేసుకున్నారు మోహన్ బాబు. డైలాగ్స్ చెప్పడంలో ఆయనతో ఓ ప్రత్యేక శైలి. విలన్ గా కెరీర్ ప్రారంభించిన మోహన్ బాబు ఆతర్వాత హీరోగా ఎదిగారు. ఎన్నో వైవిధ్యమైన పాత్రల్లో నటించారు. అలాగే ఎన్నో విజయాలను కూడా అందుకున్నారు మోహన్ బాబు. ఫ్యామిలి ఆడియన్స్ తో పాటు మాస్ ఆడియన్స్ ను కూడా తన నటనతో మెప్పించారు కలెక్షన్ కింగ్. అయితే మోహన్ బాబు చాలా మంది హీరోయిన్స్ తో నటించారు. అయితే ఓ బాలీవుడ్ బ్యూటీతో ఆయన నటించారు.అయితే ఆ హీరోయిన్ ఎవరో మీరు అస్సలు ఊహించలేరు. బాలీవుడ్ లో ఇప్పటికి డిమాండ్ ఉన్న హీరోయిన్ ఆమె.. ఆమె మరెవరో కాదు హాట్ బ్యూటీ శిల్పా శెట్టి. అవును మోహన్ బాబు సరసన బాలీవుడ్ అందాల భామ శిల్పాశెట్టి నటించారు. ఎంతో మంది హీరోయిన్స్ తో కలిసి నటించిన మోహన్ బాబు శిల్పా శెట్టితోనూ నటించారు. బాలీవుడ్ అందాల భామ శిల్పా శెట్టి ఎక్కువగా హిందీలోనే సినిమాలు చేసింది. ఆమె తెలుగులో చేసిన సినిమాలు తక్కువే. తెలుగులో శిల్పా శెట్టి చేసిన సినిమాలు నాలుగే..వాటిలో మోహన్ బాబు సినిమా ఒకటి. ఆ సినిమానే వీడెవడండీ బాబూ.! 1997 లో ఇ. వి. వి. సత్యనారాయణ దర్శకత్వంలో వచ్చింది ఈ సినిమా. ఉల్లత్తె అల్లిత్తా అనే సినిమాకు రీమేక్ ఈ సినిమా. ఈ సినిమాలో శిల్పా శెట్టి హీరోయిన్ గా చేసింది. వెంకటేష్ హీరోగా నటించిన సాహస వీరుడు సాగర కన్య అనే సినిమాతో తెలుగు ప్రేక్షకులను పలకరించింది శిల్పా శెట్టి. ఆతర్వాత మోహన్ బాబుతో వీడెవడండీ బాబూ అనే సినిమా చేసింది. ఆతర్వాత నాగార్జునతో కలిసి ఆజాద్ సినిమాలో నటించింది. ఆతర్వాత బాలకృష్ణతో భలేవాడివి బాసు అనే సినిమాలో మెరిసింది. మోహన్ బాబు ప్రస్తుతం మంచు విష్ణు హీరోగా నటిస్తున్న కన్నప్ప సినిమాలో నటిస్తున్నారు. ఈ సినిమాలో ఆయన కీలక పాత్ర చేస్తున్నారు.



# డయాబెటిస్ రోగులకు అలర్ట్.. ఇవి తింటే మీ పని ఖతమే..



డయాబెటిస్.. ప్రపంచాన్ని పట్టిపీడిస్తోంది.. అనేక దేశాల్లో లక్షలాది మంది బాధితులుగా ఉన్నారు.. ముఖ్యంగా జీవనశైలి, అనారోగ్యకరమైన ఆహారం తీసుకోవడం వల్ల మధుమేహం సమస్య నానాటికి పెరిగి పోతుందని వైద్యనిపుణులు చెబుతున్నారు. డయాబెటిస్‌లో రక్తంలో చక్కెరను నియంత్రించడం అతిపెద్ద సవాలు.. వాస్తవానికి, మధుమేహం అనేది శరీరంలో ఇన్సులిన్ ఉత్పత్తి చేయబడని లేదా సరిగ్గా ఉపయోగించబడని పరిస్థితి.. అటువంటి పరిస్థితిలో, రక్తంలో ఉన్న చక్కెర సరిగ్గా ఉపయోగించబడదు.. ఇలాంటి పరిస్థితుల్లో చక్కెర స్థాయి పెరగడం ప్రారంభమవుతుంది. ఇది ఆరోగ్యానికి చాలా ప్రమాదకరం.. అందుకే.. మధుమేహం విషయంలో రక్తంలో చక్కెర స్థాయులను సాధారణంగా ఉండేలా చూసుకోవడం మొదటి ప్రాధాన్యతగా తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. ముఖ్యంగా చాలా తక్కువ లేదా చక్కెర కంటెంట్ లేని ఆహారాన్ని తినాలని సలహా ఇస్తున్నారు. అయితే.. మధుమేహం రోగులు డ్రైఫ్రూట్స్ తింటుంటే అలర్ట్ అవ్వాల్సిందే.. డ్రై ఫ్రూట్స్ ఆరోగ్యానికి చాలా ఉపయోగకరంగా ఉన్నప్పటికీ.. మీకు డయాబెటిస్ ఉన్నట్లయితే ఈ 5 రకాల డ్రై ఫ్రూట్స్ తినడం మానుకోవాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారుకిస్‌మిస్:

కిస్‌మిస్ (ఎండుద్రాక్ష) లో సహజ చక్కెర పుష్కలంగా ఉంటుంది. కిస్‌మిస్‌లు చిన్న పరిమాణంలో ఉన్నప్పటికీ కూడా చక్కెర స్థాయిలు చాలా ఎక్కువగా ఉంటాయి. అటువంటి పరిస్థితిలో డయాబెటిక్ రోగులు దీనిని చాలా జాగ్రత్తగా తీసుకోవాలి.. లేదా పూర్తిగా నివారించాలి.

ఖర్జురం: ఖర్జూరం కూడా చాలా తీపి డ్రై ఫ్రూట్.. ఇది అధిక మొత్తంలో సహజ చక్కెరను కలిగి ఉంటుంది. రుచికరమైన ఖర్జూరం రక్తంలో చక్కెరను వేగంగా ప్రభావితం చేస్తుంది. ఒక ఖర్జూరంలో దాదాపు 66 కేలరీలు, 18 గ్రాముల చక్కెర ఉంటుంది. కాబట్టి మధుమేహం ఉన్నవారు ఖర్జూరాన్ని ఎక్కువగా తినకూడదు.

అంజీర్: అంజీర్ అద్భుతమైన డ్రై ఫ్రూట్.. దీనిని డయాబెటిక్ రోగులు తినేటప్పుడు జాగ్రత్తగా ఉండాలి. ఒక ఎండిన అత్తి పండులో సుమారు 21 గ్రాముల కార్బోహైడ్రేట్లు, 3 గ్రాముల ఫైబర్ ఉంటుంది. అయితే ఇది అధిక చక్కెర స్థాయిలను కలిగి ఉంటుంది.

పిస్తాపప్పు: పిస్తాలో మంచి కొవ్వులు.. ఫైబర్ ఉన్నప్పటికీ వాటిలో చక్కెర పరిమాణం కూడా ఎక్కువగా ఉంటుంది. అందుకే, పిస్తాపప్పుల వినియోగాన్ని పరిమితం చేయడం మంచిది. ఎందుకంటే వాటిలో కేలరీలు, కార్బోహైడ్రేట్లు ఎక్కువగా ఉంటాయి. మీరు పిస్తాలను తినాలనుకుంటే దానిని పరిమిత పరిమాణంలో తీసుకోవాలి.. అంతేకాకుండా వాటిని నేరుగా తినే కన్నా.. ఇతర ఆరోగ్యకరమైన ఆహారాలతో కలపాలి.

# ఎలక్ట్రిక్ కార్ల ఎగుమతుల హబ్‌గా భారత్!



దక్షిణ కొరియా వాహన తయారీ సంస్థ హ్యుందాయ్.. మన దేశంలో అద్భుతమైన ప్రణాళికతో ముందుకెళ్తోంది. ఇప్పటికే హ్యుందాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ తన ఐపీఓను ప్రారంభించేందుకు సిద్ధమైంది. అంతేకాక కంపెనీ నుంచి త్వరలో ఆవిష్కృతమయ్యే ఎలక్ట్రిక్ వాహనాలను ఇక్కడి నుంచి ఇతర మార్కెట్లకు ఎగుమతి చేసే అవకాశాలను అన్వేషిస్తుంది. అభివృద్ధి చెందుతున్న మార్కెట్లకు ఉత్పత్తి కేంద్రంగా తన స్థానాన్ని సుస్థిరం చేసుకునేందుకు కంపెనీ ఈ చర్యను తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. కాగా హ్యుందాయ్ రానున్న రోజుల్లో మొత్తం నాలుగు ఈవీ మోడళ్లను విడుదల చేసేందుకు ఏర్పాట్లు చేస్తోంది. ఈ ప్రణాళికల గురించిన పూర్తి వివరాలు ఇప్పుడు చూద్దాం.. భవిష్యత్తులో నాలుగు ఎలక్ట్రిక్ వాహనాలను ప్రవేశపెట్టాలని యోచిస్తున్నట్లు హ్యుందాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ చీఫ్ ఆపరేషనల్ ఆఫీసర్ తరుణ్ గార్గ్ తెలిపారు. 2024-25 ఆర్థిక సంవత్సరం నాల్గో త్రైమాసికం నాటికి ప్రముఖ స్పోర్ట్స్ యుటిలిటీ వెహికల్ (ఎస్యూవీ) క్రెటా ఎలక్ట్రిక్ వెర్షన్ కూడా ఇందులో ఉందన్నారు. అభివృద్ధి చెందుతున్న మార్కెట్లకు తాము చాలా బలమైన ఉత్పత్తి కేంద్రంగా ఉన్నామని, దానిని మరింత బలోపేతం చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. తాము 80 కంటే ఎక్కువ దేశాలకు ఎగుమతి చేస్తున్నామని చెప్పారు. ఈవీలు (ఎలక్ట్రిక్ వాహనాలు) విషయానికి వస్తే, ఇది కచ్చితంగా డిమాండ్‌పై ఆధారపడి ఉంటుందని ఆయన అన్నారు. భారతదేశంలో కంపెనీ ఏ ఉత్పత్తిని ఆఫర్ చేసినా, దానిని ఇతర మార్కెట్‌లకు ఎగుమతి చేయడానికి ప్రయత్నిస్తామని స్పష్టం చేశారు.

డిమాండ్ ఆధారంగానే.. భవిష్యత్తులో ఇక్కడ ప్రారంభించబోయే ఎలక్ట్రిక్ వాహనాలను కంపెనీ ఎగుమతి చేస్తుందా? అంటే అది డిమాండ్ పై ఆధారపడి ఉంటుందని గార్గ్ చెప్పారు. అలాగే ఈవీల ఎగుమతికి ఆయా దేశాల్లోని మౌలిక సదుపాయాలపైనే ఆధారపడి ఉంటుందన్నారు. అయితే రానున్న కాలంలో ఈ విషయంలో ఉన్న అవకాశాలను పరిశీలిస్తున్నామని స్పష్టం చేశారు. ఈ ఉత్పత్తులు ప్రధానంగా భారత మార్కెట్‌ను లక్ష్యంగా చేసుకుని ఉత్పత్తి చేస్తున్నామని, అయితే ఎగుమతులకు అవకాశాలను కూడా పరిశీలిస్తామని చెప్పారు.

సాధారణంగా భారతదేశంలో మనం ఏ ఉత్పత్తులను ఉత్పత్తి చేసినా ఆఫ్రికా, పశ్చిమాసియా, లాటిన్ అమెరికా, మధ్య అమెరికా, ఆసియా వంటి వర్ధమాన మార్కెట్లకు చాలా అనుకూలంగా ఉంటాయని గార్గ్ అన్నారు. అందువల్ల, తాము ఈవీలను ఎగుమతి చేయడాన్ని పరిగణిస్తున్నామని చెబుతున్నారు. హ్యుందాయ్ కేవలం ఈవీలను తీసుకురావడమే కాకుండా మొత్తం పర్యావరణ వ్యవస్థను కూడా అభివృద్ధి చేస్తోందని గార్గ్ చెప్పారు. కంపెనీ ప్రస్తుతం ఐయనిక్5 ఎలక్ట్రిక్ ఎస్‌యూవీని దాదాపు రూ. 45 లక్షల ధరకు విక్రయిస్తోంది

# క్రికెట్ ఫ్యాన్స్‌కు పండగే.. మళ్లీ భారత్ వర్సెస్ పాక్ మ్యాచ్..



క్రికెట్‌లో ఇండియా వర్సెస్ పాకిస్తాన్ మ్యాచ్ కు ఉన్న క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ఈ చిరకా ప్రత్యర్థులు మైదానంలో తలపడితే అభిమానుల సందడి మాములుగా ఉండదు. ఇక టీవీ ఛానెళ్ల రేటింగులు కూడా అమాంతం పెరిగిపోతాయి. అయితే దురదృష్టవశాత్తూ భారత్, పాక్‌లు కేవలం ఆసియా కప్, ఐసీసీ టోర్నీలు గత ఏడాది మాత్రమే తలపడుతున్నాయి. కాగా ఈ రెండు దిగ్గజ జట్లు మరోసారి తలపడనున్నాయి. మస్కట్‌లోని ఒమన్ క్రికెట్ అకాడమీలో ఈ మ్యాచ్ జరగనుంది. ఎమర్జింగ్ ఆసియా కప్‌లో ఈ మ్యాచ్ జరగనుంది. ఈ మ్యాచ్‌లో భారత్ ఎ, పాకిస్థాన్ ఎ జట్ల మధ్య జరగనుంది. ఈ మ్యాచ్ టీ20 ఫార్మాట్‌లో జరగనుంది. అక్టోబర్ 19న ఇరు జట్లు తలపడనున్నాయి. ఎమర్జింగ్ ఆసియా కప్‌లో భారత కెప్టెన్‌గా తిలక్ వర్మకు బాధ్యతలు అప్పగించారు. తిలక్ వర్మ అంతర్జాతీయ క్రికెట్‌లో 4 వన్డేలు, 16 టీ20లు ఆడాడు. తిలక్ వర్మతో పాటు వైస్ కెప్టెన్సీని అభిషేక్ శర్మ భుజానకెత్తుకున్నారు. రాహుల్ చాహర్ కూడా ఈ జట్టులో ఉన్నాడు. ఇతనికి అంతర్జాతీయ మ్యాచ్‌లలో కూడా అనుభవం ఉంది. ముగ్గురు ఆటగాళ్లకు అంతర్జాతీయ స్థాయి మ్యాచ్‌ల అనుభవం ఉంది. మరోవైపు జట్టులోని మిగతా ఆటగాళ్లు ఐపీఎల్‌లో తమ అదృష్టాన్ని పరీక్షించుకున్నారు. తద్వారా ఎమర్జింగ్ ఆసియా కప్‌లో భారత్ పటిష్టమైన జట్టు అడుగుపెట్టనుంది. ఐపీఎల్‌లో ఆడిన ఆటగాళ్లలో ఆయుష్ బడోని, రమణదీప్ సింగ్, ప్రభాసిమ్రాన్ సింగ్, నేహాల్ వాద్రా, అనుజ్ రావత్, హృతిక్ షౌకీన్, సాయి కిషోర్, రసిక్ సలామ్, వైభవ్ అరోరా, అకిబ్ ఖాన్ ఉన్నారు. ఎమర్జింగ్ ఆసియాకప్ తొలిసారిగా టీ20 ఫార్మాట్‌లో జరుగుతోంది. అంతకుముందు 5 ఎడిషన్లలో వన్డే ఫార్మాట్ ఆడింది.

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..